

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 03 మార్చి 2026 పేజీలు : 04




సింహవాహనంపై భక్తులకు దర్శనం ఇస్తున్న శ్రీవారు

## సింహవాహనంపై శ్రీవారి విహారం

**కదిరి, మార్చి 2 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లోభాగంగా సోమవారం శ్రీవారు సింహవాహనంపై విహరించారు. ఉదయం యాగశాల నుంచి విచ్చేసిన శ్రీవారిని గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం శ్రీవారిని సింహవాహనంపై అదిరోహింపజేసి ఆలయ ప్రాంగణంలో కొలువు తీర్చారు. అనంతరం తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు శ్రీవారు దర్శనం ఇచ్చారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులే ఆలయానికి వెళ్లాలి, వృద్దులు, దివ్యాంగులు ఆలయం వద్దకు రాలేని వారి చెంతకు శ్రీవారే వెళ్లి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

**నేడు హనుమంత సేవ :**

శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఖాద్రి లక్ష్మినరసింహస్వామి నేడు మంగళవారం హనుమంతవాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం నిత్య పూజల అనంతరం గ్రామోత్సవం నిర్వహిస్తారు. సంధ్య సమయంలో హనుమంత వాహనంపై కొలువు తీరి శ్రీవారు తిరువీధుల్లో విహరిస్తారు.

## జలజీవన్ మిషన్ పనులు వెంటనే ప్రారంభించండి

- పెండింగ్ బిల్లులు త్వరలోనే విడుదల చేస్తాం.
- ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం.



అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత.

**అనంతపురం రూరల్, మార్చి 02 ప్రభాతవార్త :**

జల జీవన్ మిషన్ నిధులతో పిఏబిఆర్,నుంచిఅనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాలకు తాగునీరు అందించే పనులను వెంటనే ప్రారంభించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆమె అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఈ పనులకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఆత్మకూరు మండలంలో 19 గ్రామాలకు తాగునీరు అందించేందుకు రూ.50.45 కోట్లతో పనులు చేపట్టగా రూ.33 కోట్ల వరకు పనులు పూర్తయ్యాయన్నారు. ఇంకా 400మీటర్ల పైప్ లైన్ పనులు ఇతర పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. అలాగే అనంతపురము రూరల్ మండలంలో రూ.39.71 కోట్లతో, 31 గ్రామాలకు నీరందించేందుకు... తాగునీటి ట్యాంకులు, పైప్ లైన్ నిర్మాణాలు చేపట్టారన్నారు. ఇందులో రూ.18 కోట్లతో పనులు పూర్తయ్యాయని.. మెయిన్ పైప్ లైన్ పనులు ఆత్మకూరునుండిఅనంతపురం సమీపం వరకు పూర్తి చేసినట్టు అధికారుల వివరించారు. ఇంకా 17వందల మీటర్ల పైప్ లైన్ పనులు, ఇతర పనులు పనులుపెండింగ్లోఉన్నాయన్నారు. ఇంత వరకు రెండు పనులకు రూ.51 కోట్లు వరకుబిల్లులచెల్లించారన్నారు. ఇంకా రూ.39.16 కోట్ల రూపాయలు మంజూరు చేయాల్సి ఉండగా ప్రస్తుతం రూ.22 కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. అయితే ఈ అంశానికి సంబంధించి ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబుదృష్టికితీసుకెళ్ళినట్లు ఎమ్మెల్యే పరిటాల సునీతవివరించారు. వారు వెంటనే నిధులు మంజూరుకుఅంగీకరించారన్నారు. అందుకే కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. త్వరలోనే నిధులు మంజూరు చేస్తారన్నారు. రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, ఈ వేసవిలోని నిర్దేశిత గ్రామాలకు తాగునీరు అందేలా చూడాలన్నారు. పెండింగ్ బిల్లులకు సంబంధించిన అన్ని నివేదికలు సిద్ధం చేయాలని కూడా ఆదేశించారు. మరోవైపు పీఏబీఆర్ అధికారులతో కూడా సమీక్ష నిర్వహించారు. రాప్తాడు మండలం, గొల్లపల్లి సమీపంలోని పీఏబీఆర్ కుడి కాలువ, నుంచి మరూరు, ముక్తాపురం వైపు ఉన్న చెరువులకు నీరు అందించే విషయం గురించి చర్చించారు. కుడి కాలువ పరిధిలో ఉన్న ప్రతి చెరువుకు ఈసారి కచ్చితంగా నీరు అందించాలని ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యకు పెద్ద పీట

- కెజిబివి జూనియర్ కళాశాల అదనపు భవన నిర్మాణానికి 1.60 కోట్ల నిధులతో భూమిపూజ చేసిన మంత్రి సవిత



జూనియర్ కళాశాల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి సవితమ్మ

**సోమందేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త**

విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రంలో విద్యకు పెద్దపీఠ వేస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు. సోమవారం మండలం లోని పాపిరెడ్డి పల్లిలో కేజీవీబీ కళాశాలలో జూనియర్ కళాశాల అదనపు భవన నిర్మాణానికి రూ.1 కోటి 60 లక్షల నిధులతో భూమిపూజ కార్యక్రమాన్ని మంత్రి సవిత నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కరాటేలో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన రాంపురం ఎం.జె.పి స్కూల్‌కు చెందిన ఆరు గురు విద్యార్థులను ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులతో సత్కరించారు. హాస్టల్ వంటగది, తాగునీటి ఆర్వో ప్లాంట్లు, స్టాక్ రిజిస్టర్లను మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని హాస్టల్ నిర్వాహకులకు ఆదేశించారు. భోజనంలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత్రికేయులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందన్నారు. హాస్టళ్లలో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లగా రూ.1.60 కోట్ల నిధులుమంజూరయ్యాయని వెల్లడించారు.అదేవిధంగా గోరంట్ల కేజీవీపీ డార్మె టరీ నిర్మాణానికి రూ.1 కోటి 60 లక్షలతో పనులు జరుగుతున్నాయన్నారు .. రొద్దం కేజీవీపీకి రూ.69 లక్ష లు, సోమందేపల్లి కేజీవీపీకి రూ.1 కోటి 60 లక్షలు కేటా యిం చామని. సోమందేపల్లి మ ండలంలోని ట్రైప్ 4 ల్యా బ్‌లు, గదుల నిర్మాణానికి రూ. 65 లక్షలతో పూర్తే చేశామన్నారు. సత్య సా యి జిల్లా వ్యాప్తంగా రూ.3 కోట్లతో బీసీ హాస్టళ్ల మర మ్మత్తులు చేప ట్టాము. గోరంట్ల ఎస్టీ హాస్ట ల్‌కు రూ.23లక్షలు, పెను కొండ ఎస్టీ హాస్టల్‌కు రూ. 26 లక్షలతో మరమ్మత్తు పనులు పూర్తి చేశా ము. డీ ఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యా యుల పోస్టులను భర్తీ చేశామని తెలిపారు.వైసీపీ ప్రభు త్వం నాడునేడు పేరుతో దోపిడీ చేసిందని, టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మిగిలిన పనులన్నీ పూర్తి చేశామని పేర్కొన్నారు.ఇచ్చిన హామీలన్నీ ఒక్కో క్కటిగా అమలు చేస్తున్నామని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగాదికి జిల్లాకి కేటాయించిన హౌసింగ్ లక్ష్యం పూర్తి చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్ మార్చి 02 ప్రభాతవార్త**

ఉగాది నాటికి జిల్లాకి కేటాయించిన హౌసింగ్ లక్ష్యం పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక , జిఎస్డబ్ల్యూఎస్, పి4, ఎన్ఆర్ఈజిఎ, పట్టాదారు పాసుపుస్తకాలు, ఏపిఎంఐపి, హౌసింగ్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తహాసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఓలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ సంబంధించి జిల్లాలో వచ్చే ఉగాది నాటికి 16,702 ఇళ్లు పూర్తి చేసి ప్రారంభించాలని లక్ష్యం కేటాయించడం జరిగిందని, కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ఇళ్ల పూర్తికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు కలిసికట్టుగా పనిచేసి కేటాయించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.ఓ కింద 2,514 ఇళ్లు మంజూరుకాగా, 1,249 ఇళ్లు గ్రౌండింగ్ చేసి 49.7 శాతం పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన ఇళ్లు వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. ఎన్ఆర్ఈజిఎ పనుల కింద మెటీరియల్ ఎక్స్పెండిచర్ నమోదుకు సంబంధించి 131 కోట్ల రూపాయలకుపైగా బిల్లుల నమోదు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 95.57 కోట్ల రూపాయలు నమోదు చేయడం జరిగిందని, మిగిలిన బిల్లుల నమోదు వెంటనే అప్లోడ్ చేయాలన్నారు. సిసి రోడ్లు, బీటీ రోడ్లు, సిసి డ్రైన్ లలో పురోగతి తీసుకురావాలని, లేబర్ బడ్జెట్ లక్ష్యం మేరకు పూర్తి చేయాలని, కూలీల మొబిలైజేషన్ ఉండాలని, వంద రోజుల పనులు కల్పన చేపట్టాలన్నారు. రెవెన్యూ పరిధిలో జిల్లాకు ఈనెలలో 6 వేల పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయాల్సి ఉందని, 3, 4 రోజుల్లోపు పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. ..ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల, జడ్పి సీఈఓ శివశంకర్, డ్వామా పిడి సలీమ్ భాష, వయోజన విద్య ఉపసంచాలకులు వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్బరాయుడు, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ క్లినిక్స్ ద్వారా న్యాయబద్ధమైన తక్షణ పరిష్కారం



రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో అధి కారులకు సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్




ఫిర్యాదుదారులతో సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

**శ్రీ సత్య సాయి జిల్లా, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రభుత్వం"రెవెన్యూ క్లినిక్స్" కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సంబంధిత సమస్యలను సమగ్రంగా న్యాయబద్ధంగా తక్షణ పరిష్కారం అందిస్తోందని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా రెవెన్యూ డివిజన్ వారీగా జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవ లు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించిన మేరకు ఈ కార్యక్ర మానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్ర మంలో తహశీల్దార్ లు, ఆర్డీవో ఒకే చోట ఉండి, రికార్డులన్నింటిని సిద్ధంగా ఉంచుకొని, ఏదైనా గ్రీవెన్స్ వచ్చినప్పుడు అర్జీదారున్ని కూర్చోబెట్టి సావధా నంగా విని డిజైనర్ కార్డులు పరిశీలించాల్సి ఉంటే అక్కడే పరిశీలించి సమ స్య పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. సర్వే చేయాల్సి ఉంటే వాటిని కూడా చేయడం జరుగుతుంది. అడంగల్ లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎప్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూముల సమస్యలు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, అలాగే జిల్లాలోని వివిధ మండలాల నుంచి అందిన భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను అత్యంత ప్రాధా న్యతతో పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ప్రతి కౌంటర్లో కూడా ఒక తహశీల్దార్, కలెక్టరేట్ నుంచి సూపరింటెండెంట్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వచ్చిన అర్జీదారుల సమస్యల కు సంబంధించి అర్జీలను కూడా కౌంటర్ లోనే రాస్తారనీ , మీసేవ ఏపీ సేవలో ఏదైనా డిజిట లైజ్ చేయాల్సి వస్తే ఎన్రోల్ చేయించి నిర్ణీత కాలపరిమితి లోగా పరిష్క రించేందుకు కృషి చేస్తారన్నారు. సమ స్యకు క్షేత్రస్థాయిలోకి వెళ్లారా లేదా, పరిశీలన చేశారా, ఫిర్యాదు పరిష్క రించిన తర్వాత అర్జీ తాలుకు ఆ ప్రతిని అందజేశార అని కూడా పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. తద్వారా మెరుగైన ఫలితాలు వస్తున్నా యనీ, అర్జీదా రులకు ఏదైనా తెలియక కోర్టుకు వెళ్లాలన్నా కూడా జిల్లా లీగల్ సెల్ వాళ్ళని సంప్రదించి ఇద్దరు ప్యానెల్ సభ్యులను కూడా కేటాయిం చడం జరిగిం దన్నారు. వారి ద్వారా సివిల్ కోర్టు కేసులను కూడా పరిష్కరిం చేందుకు కృషి చేస్తున్నామని, ఏదైనా అడంగల్ లో మార్పులు చేర్పులు చేయాలన్న తహశీల్దార్ స్థాయిలో ఎడిట్ చేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. సచివాలయం స్థాయిలో డిజిటల్ అసిస్టెంట్ వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా కూడా గ్రీవెన్స్ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నా మని, మండల స్థాయి సమస్య లపై ప్రజలు కలెక్టరేట్ కు వస్తే పరిష్కారం అవుతాయి అన్న అపోహను వదలి సమస్యలను స్థానికంగా ఉన్న ఆర్డిఓ, తాసిల్దారు అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ విజయసారధి ,ఎస్డీసీ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓలు సువర్ణ, వివిఎస్ శర్మ, ఆనందకుమార్, ధర్మవరం ఇంచార్జి ఆర్డీవో రామసుబ్బయ్య మండల తహశీల్దార్లు, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీమ పెండింగ్ ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వద్దు

- రాయలసీమ లిఫ్టును అనుమతులతో పూర్తి చేయండి
- సీమ సమస్యలపై స్పందించకపోతే ఆందోళనకు శ్రీకారం - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

**అనంతపురం, మార్చి 2 ప్రభాత వార్త బ్యూరో**

రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండ్ చేశారు. రాయలసీమ లిఫ్ట్ ను పూర్తి చేసి రోజుకు 3 టీ.ఎం.సిల నీటిని వదలాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామితో కలసి జగదీష్ మాట్లాడుతూ.. సీమ రైతాంగాన్ని తక్షణం ఆదుకోవాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాభావ ప్రాంతాలకు నీరు అందించాలనే లక్ష్యంతో కృష్ణా జలాలను మళ్లించే పథకం చేపట్టినప్పటికీ ఆశించిన ఫలితాలు కనిపించడం లేదన్నారు. మూడు లక్షల ఎకరాలకుపైగా సాగునీరు అందించాలనే ఉద్దేశంతో రూపొందించిన పథకం ప్రయోజనం లేకుండా పోయిందని వ్యాఖ్యానించారు. కాలువలు, చెరువులు, జలాశయాల్లో నీరు కనిపిస్తున్నప్పటికీ ఆయకట్టుకు సరైన స్థాయిలో నీరు అందడం లేదన్నారు. కర్నాటక రైతులు నిత్యం సాగులో నిమగ్నమై ఉంటే మన రైతులు ఏం పాపము చేశారని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

చంద్రబాబునాయుడు ప్రచార ఆర్భా టాలు తప్ప రైతులకు సాగు నీరు అందించడంలో విఫలం చెందారని పేర్కొ న్నారు. హంద్రీ-నీవా ద్వారా రోజుకు 3,550 క్యూసెక్కుల నీరు ప్రవహిం చేలా ఒకవైపు మాత్రమే 10 మీటర్ల వెడల్పుతో కాలువ నిర్మించి, మరోవైపు పనులు వదిలేశారని ఆరోపించారు. హంద్రీనీవా సుజల స్రావంతి, హై లెవల్ కెనాల్ ఆధునికీకరణకు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 2021-22లో శ్రీశైలం నుండి 21 టీఎంసీలు, 2022-23లో 19.33 టీఎంసీలు, 2023-24లో 17.14 టీఎంసీలు, 2025-26లో 46.7 టీఎంసీలు నీరు తీసుకువచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కుప్పం వరకు నీళ్ల తీసుకువస్తున్నామని ప్రభుత్వం చెప్పుకుంటున్నా, ఆయకట్టుకు సరైన నీరు అందలేదని విమర్శించారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో హంద్రీనీవా, హెచ్ఎల్సి డిస్ట్రిబ్యూటరీల ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించి రాయలసీ మలో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకో వాలని సూచిం చారు. కర్నూలు, నంద్యాల, తిరుపతి, మదన పల్లి, చిత్తూరు జిల్లాల ఆయ కట్టుకు నీరు అందించాలని కోరారు. తుంగ భద్ర కాలువ ఆధుని కీకరణ కోసం గతంలో పాద యాత్ర చేసిన నేతలు అధికారం లోకి వచ్చిన తర్వాత ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించా రు. కర్ణాటక సరిహద్దు వరకు నాలుగు వేల క్యూసెక్కుల నీరు వస్తున్నప్పటికీ ఆంధ్ర ప్రాంతంలోకి వచ్చేసరికి 1,500 క్యూసెక్కులకు తగ్గిపోతుందని తెలిపారు. దీని వల్ల 32.5 టీఎంసీల నీరు కోల్పోతున్నా మన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంను ట్రిబ్యునల్ అనుమతులతో పూర్తి చేసి రోజుకు మూడు టీఎంసీల నీటిని రాయలసీమకు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరదల సమయంలో చెరువులు నింపుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే సాధ్యం కాని గోదావరి -బనకచర్ల నదుల అనుసంధానం పేరుతో ప్రజలను మభ్యపెట్టడం మానుకోవాలని, ప్రస్తుత ప్రాజెక్టుల పూర్తి పను లపైనే దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా రాయల సీమ ఎత్తుపోతుల ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రస్తుత బడ్జెట్లో రూ. 30 వేల కోట్లు కేటాయించాలని సిపిఐ డిమాండు చేస్తుందని రాయలసీమ ఎత్తుపో తుల ప్రాజెక్టు పూర్తి అయితే దాదాపు 30 వేల ఎకరాలు రాయల సీమలో అదనంగా సాగు అవుతుందని ముఖ్యంగా సాగు నీరు పొలాలకు అందాలంటే డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం జరగాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని సిపిఐ ప్రధాన డిమాండు అన్నారు. రాయలసీమ రైతుల ప్రయోజనాల కోసం, సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలనే ప్రధాన డిమాండుగా ఉద్యమ కార్యాచరణ రూపొందించు కొని ముందు రాయలసీమ ప్రాంతంలోని ప్రతి మండల కేంద్రంలో సదస్సులు, ధర్నాలు తీవ్ర రూపంలో సిపిఐ ఉద్యమం వుంటుందని జగదీష్ తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం రాజేష్ గౌడ్, ఈ.కుళ్లాయిస్వామి, రూరల్ మండల సహాయ కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## 140 పిటీషన్లపై చర్యలు తీసుకోవాలి

: జిల్లా ఎస్పీజగదీష్



పిటిషనర్ల సమస్యలు వింటున్న ఎస్పీ జగదీష్

**అనంతపురం క్రైమ్ మార్చి 2, ప్రభాతవార్త**

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన"ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమానికి 140 పిటీషన్లు అందినట్లు జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. వీటిని వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలతో ముఖాముఖి మాట్లాడి నేరుగా సమస్యలు విన్నారు. కుటుంబ కలహాలు, రస్తా వివాదాలు, తదితర సమస్యలను స్వయంగా పరిశీలించారు. ప్రతి ఫిర్యాదును చట్టపరంగా సమీక్షించి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

బాధితులకు వేగవంతమైన, న్యాయమైన పరిష్కారం అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నిస్సంకోచంగా పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు, మహిళా విభాగం డీఎస్పీ మహబూబ్ బాషా, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పిటిషనర్లు, సహాయకులకు ఇస్కాన్ వారి సహకారంతో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేసి వడ్డించారు.

## హోలి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలి

-ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం మార్చి 02 ప్రభాతవార్త**

హోలీ పండుగను నియోజకవర్గ ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ దేశ వ్యాప్తంగా ఫాల్గుణ మాస పౌర్ణమి రోజున ఎంతో వైభవంగా హోలీ పండుగను కుల, మతాలకు అతీతంగా ప్రజలు రంగులతో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. ఈ పండుగలో రసాయనాలు కలుపకుండా సాధారణ రంగులను వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరూ స్నేహభావంతో అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

02ATP27_02ATP27.qxd 02-03-2026 PM 10:15 Page 1



## గాంధీ సర్కిల్లో పరిశుభ్రత కోసం రూ.2 లక్షలు

**- రఘువీర ఔదార్యం**



చెక్కును అందిస్తున్న దృశ్యం

హిందూపురం మార్చి 2 ప్రభాతవార్త

హిందూపురం పట్టణం నడిబొడ్డున ఉన్న ఐదు లాంతర్ల గాంధీ సర్కిల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు మాజీమంత్రి రఘువీరారెడ్డి సొంతంగా రెండు లక్షల రూపాయలను ఇచ్చారు. ఈ ఏడాది జనవరి 30న మహాత్మాగాంధీ సందేశ్ యాత్రపేరుతో మాజీమంత్రి రఘువీరారెడ్డి నీలకంఠాపురంనుంచి హిందూపురానికి పాదయాత్రచేసిముగింపు సందర్భంగా స్థానిక గాంధీ సర్కిల్లో సభను ఏర్పాటు చేశారు. జాతిపిత విగ్రహం ఉన్న ఈ ప్రాంతం అపరిశుభ్రంగా ఉండడాన్ని చూసిన రఘువీరారెడ్డి స్పందిస్తూ బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రానికి ముందు హిందూపురానికి గాంధీ వచ్చిన సందర్భంగా ఆయనకు గుర్తుగా ఈ సర్కిల్ ఏర్పడిందని అన్నారు. గాంధీ విగ్రహం చుట్టూ పరిశుభ్రంగా ఉంచేందుకు తాను రెండు లక్షల రూపాయలు సొంతంగా ఆర్యవైశ్య సంఘానికి అందజేస్తానని ఈ డబ్బును డిపాజిట్ గా పెట్టి దాని పైన వచ్చే వడ్డీ తో పరిశుభ్రత నిర్వహించాలని కోరారు. సభలో హామీ ఇచ్చిన విధంగా రెండు లక్షల రూపాయల ను రఘువీరా సోమవారం పంపించారు. స్థానిక వాసవి ధర్మశాలలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జే పి కే రాము, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ కు ఈ మేరకు సంబంధిత చెక్కును నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కేటి శ్రీధర్, కొండూరు వేణుగోపాల్ రెడ్డి, నాగరాజు, మాజీ కౌన్సిలర్ నాగభూషణ్ రెడ్డి, శెట్టిపల్లి జగన్ పాల్గొన్నారు.

## చైన్ స్నాచర్ అరెస్ట్

బ్రహ్మసముద్రం మార్చి 2 ప్రభాతవార్త



అరెస్ట్ చూపుతున్న దృశ్యం



దొంగ నుండి రికవరీ చేసిన వస్తువులు

బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 19వ తేదీన గొంచిరెడ్డిపల్లి గ్రామ సమీపమున ఒక మహిళ ను భయభ్రాంతులకు గురిచేసి తన మెడలో నుంచి చైన్ లాక్కొని వెళ్లిన వ్యక్తి అరెస్ట్ 10 రోజుల రిమాండ్ కళ్యాణదుర్గం సబ్ జైలుకు తరలించారు తులసి w/o గోపాల్ మహిళ కళ్యాణదుర్గం నుండి తన స్వగ్రామమైన నంజాపురం గ్రామం, బ్రహ్మసముద్రం మండలంకు తన స్కూటీపై వెళ్తుండగా ఉదయం 9:15 గంటలకు తన వెనుక నుండి ఒక గుర్తు తెలియని వ్యక్తి తన స్కూటీని గుద్ది తనను కింద పడేలా చేసి తనను భయభ్రాంతులకు గురి చేసి డబ్బులు ఇవ్వకుంటే తనను చంపేస్తానని తన మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని పారిపోవడం జరిగింది. కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నీలకంఠేశ్వర్ సహకారంతో, బ్రహ్మసముద్రం ఎస్ఐ సాయికుమార్ సిబ్బంది సదరు కేసులో ముద్దాయిని సోమవారం అరెస్టు చేసి విచారించగా, సదరు ముద్దాయి ఈ కేసులోనే కాక పావుగడలో రెండు చైన్ స్నాచింగ్ కేసులో 15 రోజులు జైల్లో ఉండి రిలీజ్ అయిన వెంటనే అనంతపురంలో 4వ టౌన్ పోలీస్ లిమిట్స్ లో ఒక హోండా యాక్టివా స్కూటీ ను కళ్యాణదుర్గం టౌన్ శిలీ లిమిట్స్ లోనీ ముదిగల్లు రోడ్డు లో ఒక మొబైల్ ఫోనును కూడా ఇదే తరహాలో ఒక మహిళ నుండి చోరీ చేశాడని తెలిందీ. సదరు ముద్దాయిని సోమవారం కళ్యాణదుర్గం కోర్టులో హాజరు పరచగా కళ్యాణ్దుర్గం కోర్టు మ్యాజిస్ట్రేట్ పదిరోజుల రిమాండ్ విధించడం జరిగింది. ముద్దాయి వివరాలు బండి సుబ్రహ్మణ్యం, అలియాస్ రోడ్డ, నత్తోడ, వయసు: 37 సంవత్సరాలు, తండ్రి పేరు బండి ఆదినారాయణ, సోమలదొడ్డి గ్రామము అనంతపురం రూరల్ మండలం, అనంతపురం జిల్లా. ముద్దాయి ప్రస్తుత నివాసం: గత ఏడు సంవత్సరాల నుండి కంబదూరు మండలం గుద్దేళ్ల గ్రామం లో నివాసం ఉంటున్నాడని ఎస్ఐ సాయికుమార్ తెలిపారు

## హౌసింగ్ బిల్లులపై స్పందనలో ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి

శెట్టూరు, మార్చి 02 ప్రభాతవార్త



వినతిపత్రం సమర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

గత వైసీపీ ప్రభుత్వ హయం నుండి ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఉన్న హోసింగ్ బిల్లులను మంజూరు చేయడంలో ప్రభుత్వం పూర్తిగ విఫలమయ్యందని ఎమ్మార్పీఎస్ ఉసురు పాటి బ్రహ్మయ్య మాదిగ కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి అన్నారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమంలో డిప్యూటీ తహాసీల్దార్ అనిల్ కుమార్ కుపలు డిమాండులతోకూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి మాట్లాడుతూ.... 2014సంవత్సరలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహలకు ఇప్పటి వరకూ బిల్లులు మంజూరు కాకపోవటం ఏంటని సంభంధిత అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చిన నిర్లక్ష్యం చేస్తూ ప్రజలకు మాయ మాటలు చెప్పి కాలం గడుపుతూ ప్రజలు చేసిన పిర్యాదులను పట్టించుకోకుండా ప్రజల సమస్యలును పరిష్కరించకుండా హోసింగ్ లబ్ధిదారులను ఆర్థికంగా నష్టపరుస్తున్నారని మండిపడ్డారు. బిల్లులు మంజూరు కానీ పక్షంలో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెల ఉదయ్ కుమార్. సిరివాలం నాగభూషణ తదితరులు పాల్గొన్నారు

## ఐదు పంచాయతీలలో టీబి నిల్ ధ్రువీకరించిన వైద్యులు

బ్రహ్మసముద్రం మార్చి 2 ప్రభాతవార్త



పంచాయితీ కార్యదర్శులతో టీబీ వైద్యాధికారులు

బ్రహ్మసముద్రం మండలం లో టీబీ అధికారిణి డాక్టర్ జయలక్ష్మి కళ్యాణదుర్గం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కుమార్ ఆదేశానుసారం మండలంలోని తీటకల్లు వేపులపర్తి ముప్పలకుంట బ్రహ్మసముద్రం పాల వెంకటాపురం గ్రామాలలో ఇటీవల నిర్వహించిన టిబి పరీక్షల్లో ఈ ఐదు పంచాయతీలలో టీబీ రోగాలకు సంబంధించి ఒక్కటి కూడా 5 పంచాయతీలలో లేకపోవడంతో పంచాయతీలలో కార్యదర్శులు వైద్య సిబ్బంది పనితీరును ప్రశంసిస్తూ టీబీ సూపర్వైజర్ సత్యనారాయణ టీబీ సూపర్వైజర్ శివకుమార్ సోమవారం వారిని ప్రశంసించారు.

## సీసీఆర్ కార్డులున్న కౌలు రైతులందరికీ పంట రుణాలు అందించాలి

- ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.రంగారెడ్డి, ఎం.బాలరంగయ్య
- ఉరవకొండ తహాశీల్దార్ కార్యాలయం ముందు కౌలు రైతు సంఘం ధర్నా



తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న కౌలు రైతు సంఘం

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త



రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

సీసీఆర్ కార్డులున్న కౌలు రైతులందరికి పంట రుణాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, కార్యదర్శి ఎం.బాలరంగయ్య, నియోజకవర్గ కార్యదర్శి బి.వెంకటేశులు డిమాండ్ చేశారు. కౌలు రైతుల వివిధ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉరవకొండ తహాశీల్దార్ కార్యాలయం ముందు ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో దేవాలయాల భూములు సాగు చేస్తున్న కౌలు రైతులందరికీ సీసీఆర్ కార్డులు 11 నెలల కాలానికి ఇచ్చారని ప్రభుత్వం ప్రకటించిన విధంగా కౌలు రైతులందరికీ ఎటువంటి షరతులు లేకుండా రిజర్వు బ్యాంకు నామ్స్ ప్రకారం 2 లక్షల రూపాయల వరకు పంట రుణాలు అందించాలన్నారు. బ్యాంకర్లు రెవెన్యూ రికార్డులు, ఆన్లైన్లో కౌలు రైతుల పేరున భూములు ఉంటే రుణాలు ఇస్తామంటున్నారని ఇదే విషయమై గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అయితే కౌలు రైతులకు పంట రుణాలు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. రెవెన్యూ అధికారులు బ్యాంకు అధికారులతో మాట్లాడి రుణాలు ఇప్పించాలన్నారు. ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద 20వేల రూపాయలు పెట్టుబడి సాయాన్ని గత ఏడాది అక్టోబర్ నెలలోనే ఇస్తామని చెప్పిందని అయితే బడ్జెట్లో నిధులు కేటాయించలేదని వాపోయారు. కౌలు రైతుల దరికీ అన్నదాత సుఖీభవ సాయం అందించాలనికోరారు. ధర్నా అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిప త్రాన్ని రెవెన్యూ కార్యాలయ సీనియర్సహాయకులు అశ్వర్థనారాయణ, ఏవో రామకృష్ణుడుకు అందించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు, కౌలురైతులు బి.సుంకన్న, ఎం.వెంకటేష్, ఎం.పెంచలయ్య, గంగాధర, అప్పమ్మ, ఎం.శంకరప్ప, ఎర్రిస్వామి, శీనప్ప, వెంకటరమణప్ప, ఎర్రమ్మ, లక్ష్మిదేవి, ప్రభాకర్, ఎర్రమ్మ పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా కాంట్రాక్టు ఫార్మసీ కమిటీ జిల్లా అధ్యక్షులుగా కె.ఆర్.నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నిక

చెన్నేకొత్తపల్లి, మార్చి 2 ప్రభాతవార్త



మాట్లాడుతున్న కె.ఆర్.నాగరాజు

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో, జిల్లా ఆసుపత్రిలో, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ అనంతపూర్లో కాంట్రాక్టు ఫార్మసీ ఆఫీసర్లుగా విధులు నిర్వహిస్తున్నటువంటి ఫార్మసీ ఆఫీసర్లు సోమవారం, జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా కె.ఆర్.నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఆదిలక్ష్మి ఎం.బాలకృష్ణ, కోశాధికారి జిల్లా కార్యవర్గ సభ్యులుగా మజిహాబాను, అమర్నాథ్, విశాలాక్షి, యామిని, జ్యోతి, తులసిదేవి, నజ్మాభాను, శ్రీలేఖ కౌసర్, రుబీనా, ఇర్షాద్ ఖాన్, కాంతరాజు, నూతనప్రసాద్, హరినాథ్, తేజస్విని, ఇరేష్, రామునాయక్, వినయ్ ఎన్నుకున్నారు. కెఆర్ నాగరాజు మాట్లాడుతూ.. నాపై ఎంతో నమ్మకం ఉంచి నన్ను ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్ను కున్నందుకు జిల్లాలో ఉన్న ఫార్మసీ ఆఫీసర్లు అందరినీ రెగ్యులరైజ్ చేసే విధంగా 100గ్రాస్ శాలరీ వచ్చే విధంగా ఫార్మసీ ఆఫీసర్ల జోనల్ క్యాడర్ అయినందున వచ్చే పిఆర్సిలో శాలరీ గ్రేడ్ బేసిక్ పెరిగే విధంగా ప్రభుత్వంతో నిరంతరం పోరాడుతూ శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు.

## రోడ్డుపై నిర్మించిన మరుగుదొడ్డిని తొలగించండి ప్రభు!

అమరాపురం మార్చి 2 ప్రభాతవార్త



ఎంపీడీవోకు వినతి అందిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని తమ్మడేపల్లి పంచాయతీ కేంద్రంలోని తమ్మడేపల్లి సిద్దేశ్వర కాలోనిలో రోడ్డుపై హనుమంత రాయప్ప అనే వ్యక్తి మరుగుదొడ్డి ని నిర్మించుకోవడం ద్వారా ప్రజలకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది తలెత్తినట్లు తమ్మడే పల్లి గ్రామ ప్రజలు జిటి అనిల్ కుమార్, సతీష్ ,అనిల్ ,విద్యాసాగర్, సిద్దేశప్ప, హనుమంతరాయలు సోమవారం ఎంపీడీవో రామారావుకు గ్రీవెన్స్ సెల్ సందర్భంగా వినతిని అందజేశారు. గతంలో కూడా రోడ్డుపై నిర్మించుకున్న మరుగుదొడ్డిని తొలగించాలని అధికారులకు వినతి అందించిన కూడా స్పందించలేదని వారు పేర్కొన్నారు. రోడ్డుపైనే బాత్రూం నిర్మాణం చేసుకోవడం ద్వారా కాలనీ వాసులు వెళ్లడానికి దారి లేని పరిస్థితి నెలకొన్నదని తక్షణం అధికారులు స్పందించి కాలనీ వాసులకు న్యాయం చేయాలని వారు కోరారు. దీనిపై స్థానిక ఈ ఓ ఆర్ డి మరియు గ్రామ కార్యదర్శి స్పందించి తక్షణం న్యాయం చేయాలని వారు కోరారు.

## ఈఈఎల్ ఒలంపియాడ్లో సత్తాచాటిన శ్రీనివాస పాఠశాల విద్యార్థులు

ధర్మవరంటౌన్ , మార్చి 2 ప్రభాతవార్త



ఈఈఎల్ ఒలంపియాడ్లో సత్తాచాటిన విద్యార్థులతో శ్రీనివాస పాఠశాల ప్రిన్సిపల్, డైరెక్టర్లు

అనంతపురంలోని ఏబీసీ స్కూల్లో ఆదివారం నిర్వహించిన ఈఈఎల్ ఒలంపియాడ్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు సత్తా చాటినట్టు పాఠశాల ప్రిన్సిపల్ వెంకట పెరుమాల్ తెలిపారు. పాఠశాలలో 1వతరగతి చదువుతున్న ఈక్షిత్ ప్రథమ బహుమతి, 2వతరగతి చదువుతున్న వైష్ణవి ద్వితీయ బహుమ తి, 3వ తరగతి చదువుతున్న దీక్షిత మొదటి బహుమతి 4వతరగతిలో అప్రాగ్, కార్తీకేయలు ద్వితీయస్థానం, 5వ తరగతి హేమిక ద్వితీయస్థానం సాధించారన్నారు. వీరిని ప్రిన్సిపల్ తోపాటు డైరెక్టర్ యశ్వంత్, కరస్పాండెంట్ వరలక్ష్మీ, ఉపాధ్యాయులు సోమవారం పాఠశాల ఆవరణంలో అభినందించారు.

## రెవెన్యూ క్లినిక్లో తక్షణ పరిష్కారం

**-రైతుకు పట్టా పంపిణీ**

లేపాక్షి, మార్చి 2 ప్రభాతవార్త



రైతుకు పట్టా పంపిణీ చేస్తున్న దృశ్యం

పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ క్లినిక్లో లేపాక్షి మండలం సిరివరం రెవెన్యూ గ్రామానికి చెందిన రైతుకు ఎదురవుతున్న భూ సమస్యను అధికారులు రికార్డు స్థాయిలో పరిష్కరించి తక్షణమే పరిష్కరించి రైతుకు పట్టాను జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో ఆనంద్కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిరివరం గ్రామానికి చెందిన చౌడమ్మ భూమి వెబ్ ల్యాండ్ అడంగల్లో పొరపాటున "అన్నౌన్" అని నమోదైంది. దీనివల్ల ఆమె భూమి క్రయవిక్రయాలకు ఆటంకం కలిగింది. తహసీల్దార్ సౌజన్యలక్ష్మి వెంటనే క్షేత్రస్థాయి నివేదికను పెనుకొండ ఆర్డీవోకు పంపారు. నివేదికను పరిశీలించిన ఆర్డీవో ఆనంద్కుమార్, సదరు భూమిని "పట్టా"గా మారుస్తూ తక్షణమే ఉత్తర్వులు జారీచేశారు. జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో ఆనంద్కుమార్ చేతుల మీదుగా చౌడమ్మకు సవరించిన అడంగల్ ప్రతులను అందజేశారు. ఏళ్ల తరబడి పెండింగ్లో ఉండే సమస్యలను రెవెన్యూ క్లినిక్ ద్వారా ఒక్క రోజులోనే పరిష్కరించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన అవసరం



చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

డి.హిరెహాళ్ మార్చి 2 ప్రభాతవార్త

విద్యార్థి దశ నుండే విద్యార్థిని లు విద్యతోపాటు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని ఎస్.ఐ.గురుప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మహిళా సాధికార వారం లో భాగంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శిల్ప ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ మహిళలు, బాలికలపై జరిగే అనర్థాలను నివారించడంలో పోలీసుల పాత్ర తదితర అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం మహిళలు, బాలికలపై జరిగే దురాగతాలు నివారించడంలో పోలీసుల పాత్ర అనే అంశంపై విద్యార్థినులకు డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం, పోలీ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని జింక మృతి

వజ్రకరూరు మార్చి 2 ప్రభాతవార్త



ప్రమాదానికి గురైన జింకను పరిశీలిస్తున్న ఎస్ఐ నాగస్వామి

రోడ్డును దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొని జింక మృతి చెందిన ఘటనమండలంలోని కొనకొండ్ల గ్రామ శివారు ప్రాంతంలో సోమవారం చోటుచేసుకుంది. రాగులపాడు గ్రామానికి చెందిన కదిరప్ప, మల్లికార్జునలు రాత్రి సమయంలో రాగుడుపాడు గ్రామం నుండి గుంతకల్ కు ద్విచక్ర వాహనంలో వెళ్తున్నారు. కొనకొండ్ల గ్రామ శివారులోని ఓ ప్రైవేటు స్కూలు నూతనంగా నిర్మిస్తున్న బళ్లారి హైవే బ్రిడ్జ్ మధ్య ప్రాంతంలో రోడ్డును దాటుతున్న జింక, ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో జింక తీవ్రంగా గాయపడింది. సమాచారం అందుకున్న ఎస్ఐ నాగస్వామి ఘటన స్థలానికి చేరుకున్నారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించి, జింకను గుంతకల్ పశు వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం నేడు నిర్వహించినట్లు పశువైద్యాధికారుల సమాచారం.

## ఆస్తి అనేది ప్రజల హక్కు

**సమస్యలు లేని భూ రికార్డులు ఏర్పాటే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు మంజూరు చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.**

కొత్త చెరువు: మార్చి 2 ప్రభాతవార్త.



రాజముద్ర కలిగిన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి పల్లె, రెవెన్యూ అధికారులు

ఆస్తి అనేది ప్రజల హక్కు అని సమస్యలు లేని భూ రికార్డులు ఏర్పాటు చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువు మండలం మైల సముద్రం గ్రామంలో సోమవారం రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. రెవిన్యూలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రాజముద్ర కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎవరి భూములు వారి రికార్డులు భద్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అన్ని రెవిన్యూ గ్రామాల్లో రీ సర్వే నిర్వహించి భూ సమస్యలు లేకుండా పరిష్కారానికి చర్యలు తీసుకుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు తహసిల్దార్ రామాంజనేయులు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కిలారి శ్రీనాథ్, టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, సహకార సొసైటీ అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి గోపాల్ రెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి, డీలర్ నాగేంద్ర ,మహిళా నాయకురాలు లావణ్య, లక్ష్మీదేవి రమా పాల్గొన్నారు.

## అదనపు పనిదినాలను సద్వినియోగం చేసుకోండి ఏపిఓ జగదీష్



ఏపిఓ జగదీష్

గుడిబండ మార్చి 2 ప్రభాతవార్త

మండలంలోని జీరామ్ జీ పథకంలోని శ్రామికులు ప్రభుత్వం ప్రకటించిన 50 రోజులు అదనపు పనిదినాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపిఓ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిబండ మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో మండలంలో జీ రామ్ జీ పథకం ద్వారా ఉపాధి శ్రామికులకు 50 రోజులు అదనపు పనిదినాలను కల్పించిందని కావున మండలంలోని ఉపాధి శ్రామికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఉపాధి శ్రామికులు అడిగిన వెంటనే జీరామ్ జీ సిబ్బంది పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## నీరుగారుతున్న స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం..!

- చెత్తచెదారంతో నిండిపోయిన అరబిక్ స్కూల్ మజీదువద్దగల పెద్ద కాలువ
- ఇబ్బందులు పడుతున్న రంజాన్ ప్రత్యేక ప్రార్థనలకు వచ్చే ముస్లీంలు
- పందుల సంచారం, దుర్వాసన, దోమల వ్యాప్తితో స్థానికులు సతమతం

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త



అరబిక్ స్కూల్ మజీద్వద్ద చెత్తచెదారంతో నిండిపోయిన ప్రధాన మురుగునీటి కాలువ

ఉరవకొండ పట్టణంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరుగారుతోంది. స్థానిక అరబిక్ స్కూల్ మజీద్వద్దగల ప్రధాన మురుగునీటి కాలువ చెత్తాచెదారంతో నిండిపోయి మురుగు ముందుకు కదలకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వెనుక వైపు నుండి మోదలు కాలువ నిండా చెత్తాచెదారం పేరుకుపోవడంతో పందుల సంచారం అధికమై భరించలేని దుర్వాసన, దోమల వ్యాప్తితో ప్రజలు సతమతమవుతున్నారు. నెలలు గడిచిపోతున్నా ప్రధాన మురుగునీటి కాలువను శుభ్రం చేయకపోవడంతో కాలువలో మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోయిందని మాగోడు పట్టించుకునే వారే లేరని స్థానిక ప్రజలు వాపోతున్నారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలంటూ అధికారులు ర్యాలీలు, ప్రదర్శనలు చేస్తున్నారు తప్ప క్షేత్రస్థాయిలో ఇబ్బందులను పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. రంజాన్ మాసం కొనసాగుతుండగా నిత్యం ఐదు పూటల నమాజ్ చదవడానికి (ప్రత్యేక ప్రార్థనలకు) వందలాది మంది ముస్లీంలు నిత్యం ఇక్కడి మజీద్కు వస్తుండగా భరించలేని దుర్వాసనతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రధాన మురుగునీటి కాలువ నిండిపోయినా మేజర్ గ్రామ పంచాయతీ అధికారులు స్పందించడంలేదని ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే కొన్ని రోజులకు మురుగు రోడ్లపై నుండి ఇళ్లల్లోకి ప్రవేశిస్తుందని వాపోతున్నారు.

## నిమ్మల శ్రీధర్ ఔదార్యంతో... గిరిజన మహిళలకు చీరలు పంపిణీ.....

**ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న నిమ్మల శ్రీధర్.**



గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న నిమ్మల శ్రీధర్.

గోరంట్ల మార్చి 2 ప్రభాత వార్త.

గిరిజనులు అతి పవిత్రంగా చేసుకొనే హోలీ పండుగను పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు, నిత్యశ్రీ జ్యువెలరీ యజమాని నిమ్మల శ్రీధర్ గిరిజన మహిళలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉచితంగా చీరలు పంపిణీచేసి తన మానవత్వాన్ని, గిరిజనుల పై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని తన నివాసం వద్ద గిరిజన తండా ఆడపడుచులకు హోలీ పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేసి పండుగ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కురుబ మహేంద్ర, మామిడికాయల హరిప్రసాద్, రోహిత్ (క్లస్టర్ ఇంచార్జ్), సుభహాన్ (యూనిట్ ఇంచార్జ్), చింతకాయల నాగేంద్ర.. తదీతరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

గుత్తి, మార్చి 2 ప్రభాతవార్త



విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని బేతాపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామాగ్రిని సోమవారం ఓబులేసు పంపిణీ చేశారు. హెచ్ఎం రంగనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజు పురస్కరించుకొని విద్యార్థులకు అవసరమయ్యే విద్యా సామాగ్రిని అందించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 24 మంది విద్యార్థులకు విద్యా కిట్లను అందజేశారు. క్రమశిక్షణతో విద్యార్థులు భవిష్యత్తులో రాణించాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబుళపతి, సులోచన, శివప్రసాద్, రామకృష్ణయ్య, సాధన, రవీంద్రనాథ్రెడ్డి, నరేంద్రనాథ్గౌడ్, నిరుపమా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరోజినీనాయుడు వర్ధంతి వేడుకలు

గుత్తి, మార్చి 2 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలో సోమవారం కవి కోకిల సరోజినీనాయుడు 77వ పద్ధతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ తొలి మహిళా అధ్యక్షురాలుగా, గవర్నర్గా, సమాజ సేవకురాలుగా ఆమె చేసిన కృషి ఎనలేనిదని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామ్మోహన్, కోశాధికారి కుళ్లాయి బాబు, ఉపాధ్యక్షులు షెక్షావలి, ఫక్రుద్దీన్, నారాయణరెడ్డి, దేవదాస్, శామ్యూల్, నారాయణశెట్టి, ఓబులేసు, నరసింహులు. తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు నబిసాహెబ్ మృతి

గుత్తి, మార్చి 2 ప్రభాతవార్త

గుత్తి పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు నబిసాహెబ్ (63) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.



నబి సాహెబ్ (ఫైల్ఫోటో)

# కమనీయం..నారసింహుడి కళ్యాణం

**- ఘనంగా స్వామివారి కళ్యాణోత్సవం - పూజల్లో పాల్గొన్న భక్తులు - హాజరైన వారికి అన్నదాన కార్యక్రమం**



కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



సహస్ర దీపాలంకరణలో స్వామివారు

**చిలమత్తూరు, మార్చి 2 ప్రభాతవార్త**

చిలమత్తూరు మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే భూనీల సమేత లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మో త్సవాల్లో భాగంగా సోమవారం నార సింహుడి కళ్యాణం కమనీయంగా రమణీయంగా సాగింది. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం 12 నుండి 1 గంట మధ్య శ్రీదేవి భూదేవి సమేత స్వామివారి కళ్యాణోత్స వం ఘనంగా జరిగింది. వేదమంత్రోచ్చారణల నడుమ స్వామివారి కళ్యాణం తిలకించేందుకు మండల వ్యాప్తంగా భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. అనంతరం పూజా కార్యక్ర మంలో పాల్గొన్న భక్తులకు భోజన సౌకర్యం కల్పించారు. స్థానిక వైసిపి మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో లడ్డు ప్రసాదం పంపిణీ కార్యక్రమం జరిగింది. అలాగే గ్రామ స్తులు, ఆలయ కమిటీవారు కళ్యాణో త్స వం సందర్భంగా భక్తులకు భోజనా లు వడ్డించారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయపార్టీల నాయకులు, భక్తులు, పోలీసుసిబ్బంది, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

**నేడు రథోత్సవం :**

కనుమ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి రథోత్స వాన్ని ఘనంగా నిర్వహించ నున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలి పారు. చంద్రగ్రహణం కారణంగా మేలు తేరు, మడి తేరు ఒకేసారి నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలన్నారు. పెద్దఎత్తున భక్తులు రథోత్స వంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

# 'సంజీవిని'కి దాతలు అంబులెన్స్ అందజేత

**అనంతపురం మార్చి 02 ప్రభాతవార్త**

నిస్సా హాయ స్థితిలో ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న మృతుల కుటుంబాల మృతదేహాలు తరలించడానికి తమదైన శైలిలో సంజీవిని బృం దానికి స్వచ్ఛంధ దాతలు (యుఎస్ఏ) అంబులెన్స్ ను అందజేశారు. సోమ వారం సంజీవిని సేవ బృందం సంస్థ నిర్వహకులు సంజీవిని రమణా రెడ్డి, సంస్థ సభ్యులు ప్రవీణ్, సరోజమ్మలు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్సా హాయ స్థితిలో మృతి చెందిన గుర్తు తెలియని అంతిమ సంస్కరణ కార్యాక్రమానికి అవసరమైన అంబు లెన్స్ ను యూఎస్ఏలో వున్న బంక వెంకట్ నారాయణరెడ్డి, గడ్డం కృష్ణ వర్ధన్‌రెడ్డిలను సంప్రదించగా ఒక లక్షా యాభై వేల రూపాయాల ఆర్థిక సహాయం అందజేశారన్నారు. మాతృదే శానికి సేవ చేయాలన్న దృక్ప థంతో ఈ దాతలు సహకారం అందించడంతో మరిన్ని సేవా కార్యక్రమా లను సంజీవిని సంస్థ ఉత్సా హంగా అభా గ్యులకు సహాయం చేస్తోందని, దా తలకు సంస్థ తరుపున కృతజ్ఞతలు తెలియ జేశారు.



దాతలు అందజేసిన అంబులెన్స్ వాహనంతో సంజీవిని సేవా బృందం

# ఒత్తిడిని జయించాలంటే ధ్యానంతోనే సాధ్యం

**- మాజీ సిబిఐ జేడి వీవీ లక్ష్మీనారాయణ - ఇషా ఇన్నర్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌ని సద్వినియోగం చేసుకోండి**

**అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో**

ఇషా ఇన్నర్ ఇంజనీరింగ్ పోస్టర్‌ను మాజీ సిబిఐ జెడి లక్ష్మీనారాయణ, ఆకుల రాఘవేంద్రతో కలిసి ఇన్నర్ ఇంజనీరింగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..ఒత్తిడిని జయించాలంటే ధ్యానంతోనే సాధ్యమని, ధ్యానం యోగాను ఈషా ఫౌండేషన్ వారి నిర్వహిస్తున్న ఇన్నర్ ఇంజనీరింగ్‌ను సద్విని చేసుకోవాలని ఇషా వాలెంటీర్ రవితేజ తెలియజేశారు. ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థ ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో మార్చి 4 నుంచి ఈశా ఫౌండేషన్ ఇన్నర్ ఇంజనీరింగ్ క్లాసులు అనంతపురంలో డ్రిమిట్ దూ ఇట్, గుత్తి రోడ్డులో ఉదయం 6.00 నుంచి 7.00 సాయంత్రం 6.00 నుంచి 7.00 ఇన్నర్ ఇంజనీరింగ్ అనే పరిచయం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈశా వాలంటీర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్నర్ ఇంజనీరింగ్ అనేది సద్గురు రూపకల్పన చేసిన ఒక పరివర్తన కార్యక్రమం అని ఇందులో సులభమైన యోగ సాధనలు, సెషన్లు, సద్గురు సూచనలతో రూపొందించిన ప్రక్రియలు ఉంటాయన్నారు. శాంభవి మహాముద్ర క్రియ అనే శక్తివంతమైన 21 నిమిషాల శాంభవి మహాముద్ర అనే క్రియ యోగ సాధన ఉంటుందన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ సిబిఐ జెడి వివి లక్ష్మీనారాయణ

దీనివలన వత్తిడి, భయం, అలర్జీ, బీపీ, ఆందోళన ఉపశమనం కలుగును, చాలా ఉపయోగములు కలవు వివరాలకు 7981757532/7795228317 ఫోన్ చేయొచ్చన్నారు.

# కబ్జా కోర(రు)ల నుంచి కాపాడండి..!

**: జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన బ్రాహ్మణ కుటుంబం**

**: బాధితుల ఆధారాలను పరిశీలించి హామీనిచ్చిన అధికారులు**

యాడికి(తాడిపత్రి), మార్చి 2, ప్రభాతవార్త:

దాదాపు 100 సంవత్సరాల కిందట తమ పూర్వీకులు చాగంటి సీతారామయ్య సొంత నిధులతో రాయలచెరువులో నిర్మించిన సత్రమనే అను వంశిక ఆస్థిని కొందరు కబ్జాకోరులు ఇటీవల ధ్వంసం చేసి ఆక్రమించుకునే ప్రయత్నం చేశారని, వారి బారి నుంచి తమ ఆస్తిని కాపాడాలంటూ బాధిత బ్రాహ్మణ కుటుంబం సోమవారం జిల్లా కేంద్రంలోని పీజీఆర్ఎస్‌తో పాటు డీఐజీని, ఎస్పీని కలసి ఫిర్యాదు చేశారు.

చాగంటి సీతారామయ్య వారసులైన చాగంటి వెంకట రమణమూర్తి, చాగంటి క్రిష్ణమోహన్‌లు తమ కుటుంబ సభ్యులతో పాటు వెళ్లి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఓఎస్ నం. 12-1945, ఓఎస్ నం.25-1945కు చెందిన ఫైనల్ డిక్రీ, ఓఎస్ నం.136-2012కు చెందిన తీర్పు నకలు, స్థానిక అధికారులకు చేసిన ఫిర్యా దుల నకల్లు, ధ్వంసం చేసిన సత్రం ఆనవాళ్లు జిల్లా స్థాయి అధికారులకు అందజేసి తమను కొందరు స్థానికులు ఎలా వేదిస్తున్నది కూడా వారికి వివరించినట్లు బాధితులు తెలిపారు. గత నెల 23న తమ ఆస్తిని చట్టవిరు ద్ధంగా ధ్వంసం చేసిన వేలూరు రంగయ్య, మదమంచి శివ ప్రసాద్





డీఐజీ, ఎస్పీలకు ఫిర్యాదు చేసిన బాధిత బ్రాహ్మణులు

నాయుడు, మదమంచి రాఘవ, పరిమి చరణ్, ఏసీ వెంకటనారాయణ, మా దాల రాజశేఖర్‌లతో పాటు మరో ఆరు మందిపై చట్టపరమైన చర్యలు తీసు కొని తమకు రక్షణ కల్పించాలని డీఐజీని కోరినట్లు బాధితులు రమణ మూర్తి, క్రిష్ణమోహన్‌లు తెలి పారు. 1919 -1930ల మధ్య కాలంలో రాయల చెరువు మీదుగా ప్రయా ణించే బాట సారులకు, బ్రాహ్మణులకు విడిది ఏర్పాటులో భాగంగా తమ పూర్వీ కులు సొంత నిధులతో ఈ సత్రాన్ని నిర్మించినట్లు తమ పూర్వీకులు రాసి న వీలునామా నకలును కూడా జిల్లా అధికారులకు అందజేసి నట్లు వారు వివరించారు. తదనం తర కాలంలో పసల బాల సుబ్బ న్న(చమురు బాలన్న), కురపాటి శ్రీరాములు (కాన్వెంట్ శ్రీరాములు) వంటి వారు తమ సత్రాన్ని అద్దెకు తీసుకొని తమ కుటుంబీ కులకు అద్దెలు చెల్లించినట్లు తమ వద్ద ఉన్న అద్దె రసీదులు కూడా అధికారు లకు అందజేశామని వారు తెలిపారు. రెవెన్యూ, పోలీసు అధి కారులు తమకు అండగా నిలబడతారనే నమ్మకం ఉందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ఆర్డీటీ సంస్థకు ఎఫ్ఆర్‌సీఏ పునరుద్ధరించకుంటే ఢిల్లీలో అమరణ నిరాహార దీక్ష



మాట్లాడుతున్న ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్.కె.ప్రకాష్ మాదిగ

- బడుగు, బలహీన వర్గాలు సేవలందించే స్వచ్ఛంధ సంస్థలను ఎన్‌డీఏ ప్రభుత్వం గౌరవించాలి
- కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ స్వచ్ఛంధ సంస్థ క్రిస్టియన్ సంస్థ అని ముద్రవేసే పనిని మానుకోవాలి
- ప్రభుత్వం అనంతపురం జిల్లా పరిషత్ ఛైర్మెన్ స్థానాన్ని ఎస్సీ మాదిగలకు రిజర్వు చేయాలి
- విలేఖరుల సమావేశంలో ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్.జె.ప్రకాష్ మాదిగ

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థకు ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించకుంటే దేశ రాజధాని ఢిల్లీకు జనంతో వెళ్లి ఆమరణ నిరాహార దీక్ష చేపడుతామని ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్.జె.ప్రకాష్ మాదిగ పేర్కొన్నారు. ఉరవకొండ పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో సోమ వారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్.జె.ప్రకాష్ మాదిగ మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ క్రిస్టియన్ సంస్థ కాదని బడుగు, బలహీనవర్గాల పేద ప్రజల కష్టాలను పంచుకొంటూ వారి అభ్యు న్నతికి తోడ్పాటునందిస్తున్న సేవా సంస్థని అన్నారు. అయితే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆర్డీటీకు మత సంస్థగా ముద్ర వేయాలని ప్రయత్నిస్తుం డటం సరైంది కాదన్నారు.

అనంతపురం జిల్లాలో సత్యసాయి సంస్థ, ఆర్డీటీ సంస్థ అద్భుతమైన సేవలందిస్తూ అందరి మన్ననలు పొందాయన్నారు. ఆర్డీటీ సంస్థ విరాళాల సమీకరణకు ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ కాకుండా కేంద్రం అడ్డుకోవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. భారతదేశం లౌకిక దేశమ ని ఇక్కడ వివిధ కులాలు, మతాలు ఉన్నా అందరూ ఐకమత్యంతో జీవిస్తు న్నారన్నా రు. స్వ చ్ఛంధ సంస్థలకు మతాలను అంటగట్టడంమాని వారు చేస్తు న్న సేవలను ప్రభుత్వాలు గౌరవించాలన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆర్డీట ీపట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని వాపోయారు. ఆర్డీటీ సంస్థ అన్నివర్గాలకు ఉపయో గపడుతున్న సంస్థని అలాంటి సంస్థను కాపాడుకోవాల్సి న బాధ్యత అందరిపై ఉందన్నారు.

**స్థానిక ఎన్నికల్లో ఎస్సీ మాదిగలకు సముచిత స్థానం కల్పించాలి**

త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఎస్సీ మాదిగలకు స ముచిత స్థానం కల్పించాలని ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షు లు ఆర్.జె .ప్రకాష్ మాదిగ కో రారు. అనంతపురం జిల్లా పరి షత్ ఛైర్మెన్ స్థానాన్ని ఎస్సీ మాదిగలకు రిజర్వు చేయాల న్నారు. ఇప ్పటి వరకు ఒక్క సారి కూడా జెడ్పీ ఛైర్మెన్ స్థానాన్ని ఎస్సీ మాదిగలకు రిజ ర్వు చేయలేదని పక్క జిల్లా కర్నూల్ జెడ్పీ ఛైర్మెన్ స్థానాన్ని రెండు సార్లు ఎస్సీ మాదిగలకు రిజర్వు చేశారన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన పార్టీలు ఎస్సీలకు సీట్లు కేటాయించి ప్రోత్స హించాలన్నారు. ఉరవకొండ పట్టణంలోని లక్ష్మీనరసింహ కాలనీలోని 604 సర్వే నంబర్‌లో 2017లో 13 మంది దళితులకు రెవెన్యూ అధికారులు పట్టా లిచ్చారని నేడు లబ్దిదారులు అక్కడ పీఎంఎస్ఏ కింద ఇళ్లు కట్టుకుందామని వెళితే బీసీ సామాజికవర్గానికి చెందిన ముగ్గురు బోయలు అడ్డుకొంటున్నారని వాపోయారు. ఎస్సీ వర్గాలకు ఇంటి స్థలాలు దక్కకుండా చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ సమావే శంలో ఎంఆర్‌పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు కౌకుంట్ల రవి, జిల్లా అధ్యక్షులు ఎం.రాజు, నాయకులు ఎం.రామాం జినేయులు రాంపురం చెన్నప్ప, ఓబయ్య, మధు ప్రకాష్, గంగాధర్, గోపాల్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోవడానికి ప్రధాన కారణం జగనే

**ఇదే విషయమై వైసీపీ శ్రేణులు అనాడే జగన్ ను నిలదీయాల్సింది - అసెంబ్లీలో చర్చకు రమ్మంటున్నాజగన్ బ్యాచ్ రావడం లేదు - వైసీపీవీ రౌండ్ టేబుల్ డ్రామాలు రాయలసీమ ద్రోహి జగన్ - సీమ అభివృద్ధికి సీఎం చంద్రబాబు రేయింబవళ్ల కృషి : మంత్రి సవిత**

పెనుకొండ మార్చి 2 ప్రభాతవార్త

కమిషన్ల పేరుతో దోచుకోవడానికే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మా ణానికి జగన్ తెర తీశాడు.ఎన్జీటీ అడ్డుకోవడంతో ఆ కుట్ర విఫల మైంది .2020 అక్టోబర్ లో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిపేయాలంటూ ఎన్జీటీ స్టే ఇస్తే, ఆ తరవాత మూడేళ్ల పాటు అధికారంలో ఉన్న జగన్ ఆ ప్రాజెక్టు గురించి ఎందుకు పట్టించుకోలేదు.ఇదే విషయమై ఆనాడే జగన్ ను వైసీపీ శ్రేణులు నిలదీసి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయిఉండేదని అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. సోమవారం పెనుకొండ పట్టణంలోని మంత్రి క్యా ంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా మంత్రి మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోవడానికి ము మ్మాటికీ జగనే కారణమని ,రౌండ్ టేబుళ్ల సమావేశా లంటూ ఇప్పుడు వైసీపీ శ్రేణులు చేస్తున్నదంతా డ్రామాలేనని విమర్శిం చారు.రాయలసీమను అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉం డేలా సీఎంచ ంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు.

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో వైసీపీ నాయ కులు, కార్యకర్తలు డ్రామాలు ఆడుతున్నారన్నారు. వారి రౌండ్ టేబుళ్ల సమా వేశాల డ్రామాలు ప్రజలు గుర్తించారని, వైసీపీ కుట్రలను పట్టించుకునే పరిస్థితుల్లో లేరని అన్నారు. కమిషన్ల కక్కుర్తి కోసం ఎటువంటి అనుమతులు లేకున్నా, రాయ లసీమ ఎత్తిపోతల పథకానికి తన హయాంలో జగన్ ప్రారంభానికి సిద్ధమ య్యారన్నారు. తెలంగాణాలో అధికారంలో ఉన్న ఆనాటి బీఆర్ఎస్ నాయ కులు ఎన్జీటీకి వెళ్లడంతో, ఎత్తిపోతల పథకానికి కోర్టు అడ్డు చెబుతూ, ప్రాజెక్టు పనులు నిలిపేయాలని 2020న ఉత్తర్వులు జారీ చేసిం దన్నారు. దీంతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఎక్కడవక్కడ నిలిచి పోయా యన్నారు. కోర్టు ఉత్తర్వుల తరవాత జగన్... రాష్ట్రంలో మరో మూడే ళ్లు అధికారంలో ఉన్నారన్నారు. కనీసం ఆయన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభానికి ఎటువంటి చర్యలూ తీసుకోలేదని మంత్రి సవిత విమర్శించారు. జగన్ అవినీతి, అసమర్థ నిర్ణయాల వల్ల రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోయిందన్న విషయం అందరికీ తెలిసిందేనని మంత్రి సవిత గుర్తు చేశారు. జగన్ తీరుతో రాయలసీమ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగి ందన్నారు. ఆనాడు పట్టించుకోవడం మానేసి, ఇప్పుడు రౌండ్ టేబుల్ సమావేశాలంటూ డ్రామాలు ఆడుతున్నారన్నారు. వైసీపీ నాయకుల చేష్టలను ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. జగన్ రాయలసీమ ద్రోహి అని మంత్రి సవిత తీవ్రంగా మండి పడ్డారు. ప్రస్తుతం రాయల సీమకు తాగు, సాగునీరం దిం చిన ఘనత సీఎం చంద్ర బాబు దేనన్నారు. వైసీపీ నా యకుల పొలాలకు నీరు వస్తు ందంటే అది కూడా సీఎం చంద్ర బాబు చలవేనని మంత్రి సవిత స్పష్టం చేశారు. సీఎం చంద్రబా బుతోనే రాయలసీమ అభివృద్ధి. ..రాయ లసీ మనుఅన్ని రంగా ల్లోనూ అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా 201419 మధ్య రాయలసీమ తాగు, సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12,441 కోట్లు వెచ్చించారని మంత్రి సవిత గుర్తు చేశారు. తరవాత వచ్చిన జగన్ అయిదేళ్లలో కేవలం రూ.2,011 కోట్లు మాత్రమే ఖర్చు చేశాడన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, రాయలసీమ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిం చిందన్నారు. రూ.3,870 కోట్లతో హంద్రీ నీవా కాలువను అభివృద్ధి కుప్పం వరకూ సాగు నీరందించామన్నారు. రాయలసీమను హార్టీకల్చర్, పారిశ్రా మిక, పర్యాటక హబ్ గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేశంలోకి వచ్చే విదేశీ పెట్టుబడుల్లో అత్యధిక శాతం ఏపీకే తరలొస్తున్నాయన్నారు. ఇందుకు కారణం సీఎం చంద్రబాబు విజనేనని మంత్రి సవిత కొని యాడారు.చర్చకు భయపడి పారి పోతున్న వైసీపీప్రజా సమస్యలపై చర్చకు రావాలని సవా ల్ విసురుతున్నా జగన్ గాని, ఆయన పార్టీ నేతలు పట్టిం చుకోవడం లేదని మంత్రి సవిత మండిపడ్డారు. వైసీపీ అయిదేళ్ల కాలంలో జరగని అభివృద్ధి కూటమి ప్రభు త్వం వచ్చిన 20 నెలల కాలంలో చేపట్టామని తెలిపారు. కూటమి ప్రభు త్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అసెంబ్లీకి రావా లని, పద్ధతిగా మీకు రావాల్సి న సమయం కేటాయిస్తామని చెప్పినా వైసీపీ నేతలు శాసన సభకు రావటంలేదన్నారు. శాసనమండలికి వస్తున్నా సభ జరగనీ యకుండా, క్షుద్ర రాజకీయాలు చేస్తు న్నారని మండిపడ్డారు. ప్రతి అంశంపైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని చెప్పినా, భయపడి సభ నుంచి పారిపో తున్నారని వైసీపీ ఎమ్మెల్సీలపై మంత్రి మండిపడ్డారు. 202627 నూతన బడ్జెట్ లో బీసీలకు అధిక ప్రాధాన్యం కలిగించేలా కేటాయింపులు చేశారన్నారు. తమది బీసీల పక్షపాతి ప్రభుత్వమని మంత్రి సవిత స్పష్టం చేశారు.



మాట్లాడు తున్న మంత్రి సవిత

# అంగన్‌వాడీలకు అండగా కూటమి ప్రభుత్వం

**- టిడిపి జిల్లా అధ్యక్షుడు పూలనాగరాజు**



పూల నాగరాజు

**అనంతపురం మార్చి 02 ప్రభాతవార్త**

అంగన్‌వాడీ ఉద్యోగులు, కార్యకర్తలు, హెల్పర్ల సంక్షేమానికి కూటమి ప్ర భుత్వం ఎంతో చిత్తశుద్ధితో కట్టుబడి వుంటుందని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసి జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల నిరసనపై ఆయన స్పందిస్తూ గతంలో ఎన్నడూ లేనివిధంగా రెండు మార్లు వేతనాలు పెంచిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని నిర్వేర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా వుం దని, ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లలో మౌళిక వసతులైన మంచినీరు, మరు గుదొడ్లు, సంపూర్ణ పారిశుద్ధ్య నిర్వహణతో పాటు పిల్లలకు పౌష్టిక ఆహారం అందిం చడంలో ప్రత్యేక దృష్టి సారిస్తోంద న్నారు.మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు వ్యయంతో మరుగుదొడ్ల నిర్మాణం, రూ.75 కోట్ల వ్యయం తో 5జి స్మార్ట్‌ఫోన్లు అంది ంచిన విషయం ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా వున్నా చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు అందించే సహాయంలో ఎక్కడా రాజీ పడలేదన్నారు. త్వరలో అంగన్‌వాడీ సమస్యలు పరి ష్కారమౌ తాయని ఎలాంటి ఆందోళనలు చెందవద్దని ఆయన భరోసా ఇచ్చారు.

# విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

**- ఓటిపిఆర్ఐ డైరెక్టర్ సుబ్బారెడ్డి - ఘనంగా ఓటిపిఆర్ఐ కాలేజ్ డే**



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భిస్తున్న ఓటిపిఆర్ఐ డైరెక్టర్ సుబ్బారెడ్డి



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు



విద్యార్థులకు మెమెంటోలు, సర్టి ఫికెట్లను అందిస్తున్న ఓటిపిఆర్ఐ డైరెక్టర్, ప్రిన్సిపాల్

అనంతపురం సిటీ, మార్చి 2 ప్రభాతవార్త

విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఓటిపి ఆర్ఐ డైరెక్టర్ సుబ్బారెడ్డి సూచించారు. జెఎన్‌టియుఏ అనుబంధ, ఫైల సాంకేతిక, ఔషధ పరిశోధన సంస్థ (ఓటిపిఆర్ఐ) వార్షిక క్రీడా, కళాశాల దినోత్స వ వేడుకలను సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఓటిపిఆర్ఐ డైరెక్టర్ సుబ్బారెడ్డి, ప్రిన్సి పాల్ గోపినాథ్, ఆచార్య స్వరూపారాణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. విద్యా ర్థులు కళాశాలలో బోధించే అంశాలతోపాటు వివిధ రకాల కోర్సు లను ఆన్‌లైన్ ద్వారా నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కోర్సు లను రిజిస్ట్రార్ చేసుకుని తరగతులలో పాల్గొనాలని ఆయా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తే ఉన్నత అవకాశాలు ఉంటాయని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులక సూచించారు. ఈ సందర్భంగా వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యా ర్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. అదే విధంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# ప్రణాళిక బద్ధంగా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలి

**-మురికి కాలువల్లో పూడిక తీత, చెత్త తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**-పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారులుకు కమిషనర్ జస్వంతరావు ఆదేశం**

**అనంతపురం మార్చి 02 ప్రభాతవార్త**

నగరంలో ప్రణాళిక బద్ధంగా పారిశుద్ధ్య నిర్వహణ నిర్వహణ చేపట్టాలని, మురికి కాలువల్లో పూడిక తీత, చెత్త తరలింపు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు సంబంధిత పారిశుద్ధ్య విభాగపు పర్యవేక్షణ అధికారలకు, స్వర్ణ వార్డుల శానిటరీ సెక్రటరీలకు ఆదేశించారు. సోమవారం ఆయన సాధారణ పర్యవేక్షణలో భాగంగా నగరంలోని బళ్లారి బైపాస్ రోడ్డు, కళ్యాణదుర్గం రోడ్డు, ప్లైఓవర్ బ్రిడ్జిల కింద భాగాలు, కలెక్టరేట్ నుంచి సరిహద్దు ప్రాంతమైన ఎస్‌జెఆర్ ఫంక్షన్ హాల్, జెఎన్‌టియూ రోడ్డుల పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించడంతో పాటు మరువ వంకలో పూడికతీత పనులను పరిశీలించారు. చెత్త తరలిం చకుండా పలు ప్రాంతాల్లో కుప్పలు తెప్పలుగా వుండడంతో సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయగా దశలవారీగా శుభ్రం చేస్తున్నా మన్నారు. శివారు ప్రాంతాల్లో చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించి ఇంటింటి చెత్త సేకరణకు వచ్చే వాహనాల్లో వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో 1వ సర్కిల్, 2వ సర్కిల్‌తో పాటు 6వ సర్కిల్‌లో చెత్త దిబ్బలు తరలించడానికి ప్రణాళికను రూపొం దించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ప్రధానంగా స్మశాన వాటిల్లో ముళ్ల కంపలను తొలగించేలా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో ఇన్‌చార్జ్ ఆరోగ్య అధికారి బి.ఎల్.నరసింహా, ఆయా సర్కిల్స్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.